## కందుకూరు పశువైద్యశాల తనిఖీ

కందుకూరు, జనవరి 31 : కందుకూరు ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని రంగారెడ్డి జిల్లా పశుసంవర్ధశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) డాక్టర్ కృష్ణయ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించిన అనంతరం డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సమయానికి వస్తున్నారా లేరా అని రైతులను అడిగారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు రేవతి, షాహిన్ షేక్, సంధ్యారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

## జంతువులను రక్షించాలి

కందుకూరు, జనవరి 31 : జంతువుల పరిరక్షణ కోసం కృషి చేయాలని కందుకూరు పశువైద్య అధికారి డాక్టర్ రేవతి తెలిపారు. బుధవారం కందుకూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో జంతు పక్షోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మూగ జీవాలను రక్షించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రోగ నిరోధక టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో రాచులూరు, లేమూరు డాక్టర్లు షాహిన్ షేక్, సంధ్యారాణి, ప్రధానోపాధ్యాయుడు మురళీమోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

### ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



గూడూరులో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, జనవరి 31 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డిసెంబర్ 9న రైతుల ఖాతాల్లో రైతు బంధు డబ్బులు వేస్తామని చెప్పి ఇంకా వేయలేదు.. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని గూడూరు, మాదాపూరు గ్రామాల్లో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడిన 50రోజుల్లోనే బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై భౌతికదాడులు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు తనపై నమ్మకం ఉంచి గెలిపించారని వారి ఆశలను వమ్ముచేయకుండా కష్టపడి పనిచేస్తానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పల్లె ప్రగతి ద్వారా నిధులను ఇచ్చి విధులు నిర్వహించేలా నాటి సీఎం కేసీఆర్ చొరవ తీసుకున్నారని చెప్పారు. గ్రామాల అభివృద్ధికి బాటలు వేసినట్లు తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. సర్పంచ్‌లు పొలెమోని శ్రీలత, శ్రీహరి, మంద సాయిల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, ఎంపీపీ మంద జ్యోతి పాండు, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, వైస్ ఎంపీపీ గుంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కాకి దశరథ, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్ రెడ్డి. డైరెక్టర్లు ఆనంద్, పారిజాతం, యూత్ నాయకులు పాల్గొన్నారు.



## షాదీముబారక్ చెక్కులు పంపిణీ

సైదాబాద్, అంబర్‌పేట, చార్మినార్ మండల పరిధిలోని లబ్ధిదారులకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను బుధవారం మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకాలను పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించటానికి తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. 111 మందికి చెక్కులను అందజేశామని, 100 మందికి షాదీముబారక్, 11 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశామని తెలిపారు. – సైదాబాద్, జనవరి 31

## మాలధారణ స్వాములకు బియ్యం, సామగ్రి పంపిణీ

వనస్థలిపురం, జనవరి 31: మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో శివ మాలధారణ స్వాములకు బియ్యం, ఆహార సామగ్రిని పంపిణీ చేశారు. ఎల్బీనగర్ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో జరిగే నిత్యాన్నదానానికి అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ముద్దగౌని సతీశ్‌కుమార్ గౌడ్ మా ట్లాడుతూ.. శివతత్వాన్ని ప్రపంచానికి విస్తరించడమే తమ సంస్థ లక్ష్యమన్నారు. స్వాములకు నిత్యం అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. అందుకు తమ వంతుగా సహకారం అందిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.

**లింకు డాక్యుమెంట్ పోయినది**

లంబరామ్ చౌదరి S/o కీ॥శే॥ సుజరామ్ చౌదరి R/o H.No.6-120, గ్రా॥ మం॥ మహేశ్వరం, జి॥ రంగారెడ్డి, నాకు సంబంధించిన సర్వే నెం: 341/ఈ/2/2, లింకు డాక్యుమెంట్ నెం: 2797/2021 తేది. 30-11-2023న మా ఇల్లు మారుతుండగా పోయినది. దొరకినవారు ఈ క్రింది సెల్ నెంబర్‌కి ఫోన్‌చేసి ఇవ్వగలరు.

**8465870731**

**NOTICE**
**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: L.B.NAGAR**
S.O.P.No. 01 OF 2024

Between:
Parvatham Lalitha ...Petitioners
AND
State Bank of India & Another ...Respondents

To,
2. All Concerned ...Respondents

Please take notice that the petitioners have filed above mentioned succession O.P for the declaration of petitioner as successor/legal heir of Late Parvatham Linga Chary. The Same is posted on **28-02-2024** for your appearance at 10.30 a.m. either in person or through your Advocate, otherwise the matter will be heard and decided ex-parte.

(BY ORDERS OF THE COURT)
**M/s. M.Tirupathi, M.Naveen Chandra K.N.Santhosh,** Advocates
Flat No. 403, Varshith Villa, H.No. 12-8-275/11/1 & 275/12, Alugaddabavi, Mettuguda, Secunderabad-17
9398274236, 9640909062
Counsels for Petitioner

## తండాలను ఎంతో అభివృద్ధి చేశాం : ఎమ్మెల్యే



మినీ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించి.. మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

బడంగ్‌పేట్, జనవరి 31 : గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తండాలు ఎంతో అభివృద్ధి చెందాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి తెలిపారు. మహేశ్వరం మండ లం కేసీ తండాలో ఏర్పాటు చేసిన మినీ ఫంక్షన్ హాల్‌ను బుధవారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ చొరవతో గిరిజన తండాల అభివృద్ధికి ఎంతో కృషి చేశానని తెలిపారు. గతంలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం స్థలం కేటాయించడంతో పాటు నిర్మాణానికి నిధులు కేటాయించి ఫంక్షన్‌హాల్‌ను నిర్మించి నిర్మాణం పూర్తి చేసి గిరిజనులకు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నిరుపేదలు అన్ని రకాల శుభకార్యాలు నిర్విహించుకోవచ్చని చెప్పారు. హాల్‌ను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల ఎంపీపీ సునీత, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చలాన్లు ఆపాలంటూ.. ట్రాక్టర్లతో యజమానుల నిరసన

సైదాబాద్, జనవరి 31: శ్రీరేణుకాఎల్లమ్మ ట్రాక్టర్స్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సైదాబాద్ రహదారిపై ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు తమ వాహనాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి భగవంత్, అడ్వైజర్ బి.శ్రీనువాస్ మాట్లాడుతూ.. నగరంలోకి ప్రవేశం లేదని ట్రాఫిక్ పోలీసులు ట్రాక్టర్లకు చలాన్లు వేస్తూ వేధిస్తున్నారని ఆరోపించారు. వ్యర్థాలను, మట్టి కుప్పలను తీసుకెళ్లటానికి నగరంలోకి వచ్చే ట్రాకర్లకు చలాన్లు రాస్తున్నారని ఆరోపించారు. జీహెచ్ఎంసీ చేపట్టి అనేక పనుల మరమ్మతులకు సంబంధించిన మెటీరియల్, వ్యర్థాలను తొలగించేందుకు తాము రాత్రి, పగలు పనిచేస్తుంటే తమ వాహనాలను, అడ్డుకుని వాటిపై చలాన్లు రాయటం దారుణమన్నారు. నగరాభివృద్ధిలో తాము భాగస్వామ్యం అవుతుంటే చల్లాను రాయటం ఎంతవరకు సమంజసమని. తమకు న్యాయం జరిగే వరకు ఉద్యమిస్తామని పేర్కొన్నారు. సంతోష్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నర్సింహనాయక్, సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ రాఘువేందర్‌కు తమ సమస్యలను ట్రాక్టర్ యజమానులు విన్నవించగా, ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

**IN THE COURT OF THE 1st JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT :: AT SECUNDERABAD**
**O. S. No: 613 of 2021**

Between:
**State Bank of India,** ...Plaintiff
And
**Sai Balaji Battery Centre & another** ...Defendants

To
1) Sai Balaji Battery Centre, Represented by its Proprietor Moddu Satti Reddy, aged about 43 years, Occ: Business, R/o. 2-4-136, P. No. 51 & 52, Opp. Indian Petrol Pump, Snehapuri X Road, Nagole, Hyderabad - 500035.
2) Moddu Satti Reddy, aged about 43 years, Occ: Business, R/o. 2-6-9/1, P. No. 136, Jaipuri Colony, Hyderabad - 500068. ...Defendants

**NOTICE**

That the above named plaintiff herein filed the above suit against you for recovery of money and the case is posted to **14-03-2024.** Therefore you are hereby called upon to appear before the Hon'ble Court above mentioned on **14-03-2024 at 10.30 AM** either in person or through counsel, otherwise the above matter will be heard and decided as per law.

// By order of the Hon'ble Court //
**M. A. Krishna Rao**, Advocate,
Shop No.20, Sri Dattasai Complex, RTC X Roads, Hyderabad.

## ఉద్యోగులపై దాడులను సహించం

సైదాబాద్, జనవరి 31: మాదన్నపేట ఎస్ఆర్టీ కాలనీలో విద్యుత్ బిల్లు వసూళ్లకు వెళ్లిన విద్యుత్ ఉద్యోగిపై దాడిని ఖండిస్తూ బుధవారం ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ కార్యాలయం వద్ద టీఎస్‌యూఈఈయూ, (సీఐటీయూ) సెక్రటరీ సురేశ్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కె.ఈశ్వర్ మాట్లాడుతూ.. విద్యుత్ బిల్లులను వసూళ్లు చేయటానికి వెళ్లిన ఉద్యోగులపై దాడులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండించారు. రోజు రోజుకూ ఉద్యోగులకు రక్షణలేకుండా పోయిందని, దాడిచేసిన వారిపై కఠినంగా వ్యవహరిస్తే ఇలాంటి ఘటనలు పునరావృత్తం కావన్నారు. ఆస్మాన్‌ఘడ్ డివిజన్ డీఈ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యుత్ ఉద్యోగిపై దాడిచేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి, జైలుకు పంపారన్నారు. కిందస్థాయి ఉద్యోగులపై దాడులకు పాల్పడటం సరైన పద్ధతికాదని హితువు పలికారు. విద్యుత్ ఉద్యోగులకు అన్ని విధాలుగా మేనేజ్‌మెంట్ అండగా, రక్షణగా ఉంటుదని ఆయన హామీ ఇచ్చారు. 1104 యూనియన్, 327 యూనియన్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్, ఇంజినీర్స్ అసోసియేషన్ డిప్లామా నాయకులు నిరసనకు మద్దతు ప్రకటించి పాల్గొన్నారు.



ఆస్మాన్‌ఘడ్ విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న విద్యుత్‌శాఖ అధికారులు, ఉద్యోగులు

## బిల్ కలెక్టర్‌పై కేసు నమోదు చేయాలి

మాదన్నపేట, జనవరి 31: మాదన్నపేట పీఎస్ పరిధిలో విద్యుత్ బిల్లు బకాయిలకోసం వెళ్లిన బిల్ కలెక్టర్ రజనీష్ బాబుపై దాడిచేసి గాయపరిచిన ఘటనలో నిందితులు షఫాత్ అలీ, అక్రమ్ అలీపై విద్యుత్ కార్మిక సంఘాలు కేసు నమోదు చేయించిన సంగతి తెలిసిందే. అయితే షఫాత్ అలీ, అక్రమ్ అలీపై కేసు నమోదు చేసిన విషయాన్ని తెలుసుకున్న యాకుత్‌పురా ఎమ్మెల్యే మిరాజ్ హుస్సే న్, సంతోషనగర్ కార్పొరేటర్ ముజఫర్ హుస్సేన్, తలాబ్ చంచ లం కార్పొరేటర్లు సమీనా బేగం మంగళవారం అర్ధరాత్రి మాదన్నపేట పీఎస్ ముందు ధర్నాకు దిగారు. వృద్ధురాలితో రజనీష్ అసభ్యంగా ప్రవర్తించారని, అతడిపై కూడా కేసు నమోదు చేయాలని పీఎస్ ముందు బైఠాయించటంతో, పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నంచేశారు. అందుకు వారు అంగీకరించకపోవటంతో పోలీసులు రజనీష్‌పై కేసు నమోదు చేయటంతో ధర్నాను ఉపసంహరించుకున్నారు. అయితే పాత బస్తీలో విద్యుత్‌శాఖ సిబ్బందికి రక్షణ లేదని, బకాయిల కోసం వెళ్లే బిల్ కలెక్టర్లపై దాడులకు పాల్పడటంతోపాటు తమపై తప్పుడు నమోదు చేయిస్తున్నారని ఆస్మాన్‌ఘాట్ డివిజన్ ముందు టీఎస్ఈఈయూ, సీఐటీయూ విద్యుత్ కార్మిక సంఘం ధర్నాకు పిలుపునిచ్చింది.

**హెచ్చరిక ప్రకటన**

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా రంగారెడ్డి జిలా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, కుంట్లూర్ గ్రామం, సర్వే నం. 162/E లో విస్తీర్ణం ఎ. 0.17 గుంటలు, సర్వే నం. 174లో ఎ. 2.04 గుంటలు, 175 ఎ-1.03 గుంటలు, 176/2/A ఎ.4.38 గుంటలు, మొత్తం విస్తీర్ణం ఎ. 8.23 గుంటలు కలిగిన భూమి మరియు అది X అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి, రంగారెడ్డి జిల్లా ఎట్ ఎల్.బి. నగర్ ఫైల్‌పై పెండింగ్‌లో ఉన్న O.S.No. 768/2001 ప్రకారం సివిల్ దావాలో సబ్జెక్ట్ మ్యాటర్‌గా ఉంది మరియు దానిని నా క్లయింట్లు శ్రీమతి బి. స్వర్ణలత మరియు ఎం. ప్రేమలత తరపున సదరు దావాలో ప్రతివాదులలో ఒకరైన సురభి వెంకట్ రెడ్డి, తండ్రి సురభి జగన్‌మోహన్ రెడ్డి మరియు ఇతరులపై ఫైల్ చేసారు మరియు సదరు ప్రతివాది మూడవ పార్టీల పేరున డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కల్పిస్తూ అన్యాక్రాంతం చేయడానికి ప్రయత్నిస్తున్నారు మరియు భూమి స్వభావాన్ని మార్పు చేయడానికి కూడా ప్రయత్నిస్తున్నారు. అందువల్ల, పై పార్టిషన్ దావా పెండింగ్‌లో ఉన్నప్పుడు సురభి వెంకట్ రెడ్డితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని సాధారణ ప్రజలను ఇందుమూలముగా నేను హెచ్చరిస్తున్నాను. ఈ హెచ్చరిక ప్రకటనను కాదని ఎవరైనా వ్యక్తి లేదా వ్యక్తులు ఏవేని అమ్మకం లావాదేవీలు కుదుర్చుకుంటే అవి చెల్లవు మరియు దానికి నా క్లయింట్లు బాధ్యులు కారు మరియు దానిపై వ్యయ పర్యవసానాలకు వారే బాధ్యులవుతారు.

సం/- **డి. వెంకట్ రెడ్డి,** అడ్వకేట్స్
ఇం.నం. 11-8-157/A, రోడ్ నం.9,
క్రాంతినగర్, కొత్తపేట, హైదరాబాద్.
సెల్: 9948097075




అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శంకర్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ జ్యోత్స్నప్రభ

## అసోసియేట్ ప్రొఫెసర్లకు ఘన సన్మానం

హయత్‌నగర్, జనవరి 31: హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందిన జంతుశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ బి.శ్రీనివాస్‌రెడ్డి, చరిత్ర అధ్యాపకుడు డాక్టర్ ఎన్.మల్లేశం, వాణిజ్య శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ ఈ.శంకర్, గ్రంథ పాలకుడిని అమరేందర్‌రెడ్డిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జ్యోత్స్నప్రభ కళాశాల ఆవరణంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎందరో విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన అధ్యాపకులు విద్యా సంబంధమైన పరీక్షలు, సెమినార్లు, పరిశోధనా పత్రాలను సమర్పించి కష్టపడి సాధించి వృత్తిపరమైన విజయాలతో పదోన్నతి పొందడం వారి ప్రతిభకు నిదర్శనమన్నారు. జీవితంలో మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. డాక్టర్ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.సురేశ్, డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారూఖీ, డాక్టర్ హృదయ రాజు, డాక్టర్ రాకేశ్ భవాని, డాక్టర్ ధన్‌రాజ్, డాక్టర్ రవీందర్, డాక్టర్ కిరీటం, డాక్టర్ గీతా నాయక్, పదోన్నతి పొందిన అసోసియేట్ ప్రొఫెసర్లకు అభినందనలు తెలిపారు.

## ఘనంగా అమ్మా నాన్న ఫౌండేషన్ వార్షికోత్సవం



మార్గం రాజేశ్‌కు డాక్టర్. ఏపీజే అబ్దుల్ కలామ్ అవార్డును అందజేస్తున్న అశోక్, రాధ తదితరులు

ఆర్కేపురం, జనవరి 31 : అమ్మా నాన్న ఫౌండేషన్, ఫుడ్ బ్యాంక్ బైంసా ఆధ్వర్యంలో అమ్మా నాన్న ఫౌండేషన్ 13వ వార్షికోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవలు అందించిన ప్రముఖులను ఘనంగా సత్కరించడంతో పాటు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ చిత్రలేఅవుట్ కాలనీలో అనాథ విద్యార్థి గృహాన్ని ఏర్పాటు చేసి అనేక మంది అనాథ విద్యార్థులను చేరదీసి వారికి విద్యా బుద్ధులు నేర్పించడంతో పాటు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న గృహ నిర్వాహకుడు మార్గం రాజేశ్ చేస్తున్న సేవలను గుర్తించి ఆయనకు డాక్టర్. ఏపీజే అబ్దుల్ కలామ్ అవార్డును అందజేశారు. ఈ అవార్డును ఆదిలాబాద్ షిర్డీ సాయి సేవా సొసైటీ అధ్యక్షుడు దెబ్బడీ అశోక్, బజార్ మం డల ప్రజా పరిషత్ డెవలప్‌మెంట్ అధికారి రాధ చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Date: 31-01-2024

The General Public is hereby informed that my Clients **1) SRI RACHAKONDA NARASIMHA RAO, S/o. Rachakonda Ramakoteshwar Rao and 2) SRI RACHAKONDA SHABARINATH, S/o. Rachakonda Ramakoteshwar Rao** intending to purchase the below mentioned schedule of property from its owners i.e., **1) SRI GUNDA GOURI SHANKER, 2) SMT. GOURISETTY KALYANI, 3) SRI GUNDA ARUN KUMAR, 4) SMT. MADUGULA SRIVANI.** My clients had paid substantial amount towards part of sale consideration, If any person/s have any claim, right, share, charge, objection or interest whatsoever in respect of the said property or transaction, may contact the undersigned with all the relevant original certified documents within (7) seven days from the date of publication of this notice. After the expiry of the notice period, my clients will proceed with the registration. The objection or claim etc., thereafter shall not be entertained and deemed as waived.

**SCHEDULE OF PROPERTY**

All that the House bearing Municipal No. 17-1-383/60, on Plot No. 60, admeasuring 606 Sq.yds. or equivalent to 506.68 Sq.Mtrs., in Sy.Nos. 209, 217 & 218, situated at Vinay Nagar Colony, Saidabad, in Ward No. 17 and Block No. 01, Under "GHMC", Hyderabad District, Telangana State.

**Contact:**
**ADV. RAYAPOLU KARTHIK,**
SRK Legal & Real-Estate Consultancy,
H.No. 16-1-24/186, Saidabad Colony,
Hyderabad, Telangana State-500 059,
Karthikadvocate9@gmail.com,
**Mobile No. 9573849300.**

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

సైదాబాద్, జనవరి 31: రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం చంపాపేట చౌరస్తాలో సంతోష్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నర్సింహనాయక్ భారీ వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలోకి ఉదయం వేళల్లో భారీ వాహనాలు, నిర్మాణ సామగ్రి సరఫరా చేసే పెద్ద వాహనాలకు, లారీలు, ట్రావెల్ బస్సులు, డీసీఎంలకు అనుమతిలేదని, వారికి కేటాయించిన సమయంలోనే వెళ్లాలని, అదే విధంగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు.

## మాదిగ యువసేన గ్రేటర్ అధ్యక్షుడిగా రామస్వామి

చాదర్‌ఘాట్, జనవరి 31: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాదిగల హక్కుల సాధనకు నిరంతరం పోరాటం చేస్తుందని ఎమ్మార్పీఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు దర్శనం రామస్వామి మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా దర్శనం రామస్వామిని నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు ఆర్‌జే ప్రకాశ్ మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బోయిని ఎల్లేశ్ మాదిగ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.

## మార్చి 25 నుంచి 'వేదాంత జ్ఞాన' సభలు

ఎల్బీనగర్, జనవరి 31: మార్చి 25, 26, 27వ తేదీల్లో హైదరాబాద్, బాలాపూర్‌లోని ఎస్‌పీఆర్ కన్వెన్షన్‌లో 98వ శ్రీసనాతన వేదాంత జ్ఞాన సభలు జరుగనున్న సందర్భంగా బుధవారం శ్రీవ్యాసాశ్రమ గురుపరంపర స్వామివారిని నివాసంలో గడ్డిఅన్నారం సత్యనారాయణ స్వామి ఆలయం చైర్మన్ నర్సింహ గుప్తా కలిసి ఘన స్వాగతం పలికారు. పూలమాల సత్కరించి స్వామి ఆశీస్సులు పొందారు.

## సీఐలకు సన్మానం..

వనస్థలిపురం, జనవరి 31 :వనస్థలిపురం డివిజన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన రవికుమార్‌ను బుధవారం స్వర్ణకార సంఘం ఆధ్వర్యంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మూరు రాఘువాచారి, సతీశ్‌కుమార్, రమేష్ చారి, బ్రహ్మాచారి, లక్ష్మణ్, సాయి ప్రకాశ్ పాల్గొన్నారు.

**ఆర్కేపురం, జనవరి 31 :** చైతన్యపురి పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్ నాగరాజును బుధవారం సామాజిక సేవా వేత్త ఉపేందర్‌రెడ్డి, సురేశ్, శ్రీనివాస్, వంగాల శ్రీకాంత్‌రెడ్డి, ఇస్మాయిల్, మాచర్ల వరుణ్, కాళిదాసు, విప్లవ్ తదితరులు కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక, చిత్రంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, జనవరి 31: ఎల్బీనగర్ నియోజకవర్గం సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకుంటామని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. బుధవారం రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డితో కలిసి ఎల్బీనగర్ నియోజకవర్గంలోని సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. ని యోజకవర్గంలోని ప్రజలకు ఇబ్బందులు జరుగకుండా సమస్యలను పరిష్కారం చేస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని స్థానిక సమస్యలు, భూ సమస్యలు పరిష్కారం చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం, కందుకూరు ఆర్డీఓలు అనంతరెడ్డి, సూరజ్‌కుమార్, పరిశ్రమల జీఎం రాజేశ్వర్‌రెడ్డి, తాసీల్దార్లు పాల్గొన్నారు.

## కాలనీల్లో చెత్త కనిపిస్తే.. చర్యలు తప్పవు

సైదాబాద్, జనవరి 31: పారిశుధ్య నిర్వహణ పనులను సక్రమంగా నిర్వర్తించని సిబ్బందిపై కఠినంగా వ్యవహరిస్తామని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ తెలిపారు. బుధవారం డివిజన్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత లేకపోవటంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలను స్వయంగా పరిశీలించటానికి క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తిస్తున్నామని తెలిపారు. కరణ్‌బాగ్ కాలనీలో కొత్త రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామని, నిధులు మంజూరు కాగానే పనులను మొదలు పెడుతామన్నారు. కాలనీలో మ్యాన్‌హోళ్ల మరమ్మతులు చేపట్టి అవసరమైన ప్రాంతాల్లో కొత్త మ్యాన్‌హోళ్ల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మురుగు నీటిని తొలగించి..చెరువును శుభ్రం చేస్తాం

### ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చంపాపేట, జనవరి 31: బైరమాల్‌గూడ చెరువులో మురుగు నీటిని తొలగించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అధికారులకు ఆదేశించారు. చంపాపేట డివిజన్ పరిధిలోని బైరమాల్‌గూడ చెరువులో ఎగుర ప్రాంతాల నుంచి వచ్చే మురుగు నీరు చెరువులో కలువడంతో దుర్వాసన వస్తుందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే.. అధికారులతో కలిసి చెరువును సందర్శించారు. గతంలో చెరువులో డ్రైనేజీ నీరు కలువకుండా ఏర్పాటు చేసిన జంక్షన్లలో చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వస్తుందని తెలిపారు. జేసీబీల సహాయంతో చెరువులో నీరు కాళీ చేసి.. వ్యర్థాలు తొలగించేందుకు చర్యలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ పాలకమండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, అధికారులు డీఈ పవన్. జీహెచ్ఎంసీ సర్కిల్-4 ఉప కమిషనర్ దశరథ, ఈఈ కోటేశ్వర రావు, వాటర్ వర్క్స్ అధికారులు సరిత, రమ్యభారతి, నాయకులు సుంకోజు కృష్ణమాచారి, రాజిరెడ్డి పాల్గొన్నారు.



బైరమాల్ గూడ చెరువును సందర్శించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

## శివారు కాలనీల అభివృద్ధే లక్ష్యం

మన్సూరాబాద్, జనవరి 31: శివారు కాలనీల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నట్లు మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. హయత్‌నగర్ పరిధి విష్ణునగర్‌కాలనీలో నూతనంగా చేపడుతున్న సీసీరోడ్డు పనులను బుధవారం కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజయవాడ జాతీయ రహదారికి అనుసంధానంగా ఉన్న విష్ణునగర్ కాలనీలో సీసీ రోడ్డు వేయడం వలన పలు కాలనీల ప్రజల ప్రయాణాలు సాఫీ గా సాగే అవకాశం ఉందని తెలిపారు. మాన్య నాయక్, రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, టీవీఎన్ రావు పాల్గొన్నారు.

## శృంగేరి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సుబ్బారావు



ఎల్బీనగర్, జనవరి 31: మోహన్‌నగర్ శృంగేరి కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా సీహెచ్. సుబ్బారావు, ఉపాధ్యక్షుడిగా టి.శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా కె.నిరంజన్, సంయుక్త కార్యదర్శిగా జి.రవికుమార్, కోశాధికారిగా ఎ.బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా ఎన్.రామారావు, పి.మోహన్‌రావు, జి.కంట య్య, జి.పార్వతి ఏకగ్రీంగా ఎన్నికయ్యారు.

## ఆలయం మీదుగా బ్రిడ్జి నిర్మాణం చేయొద్దు

సైదాబాద్, జనవరి 31: సైదాబాద్ ప్రధాన రహదారిపై ఉన్న హనుమాన్ దేవాలయంపై స్టీల్ బ్రిడ్జి నిర్మాణం చేయకుండా పనుల అలైన్‌మెంట్‌ను మార్చాలని కోరుతూ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ, నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ, మాజీ కార్పొరేటర్ కె.సహదేవ్ యాదవ్, వినయ్‌కిశోర్ యాదవ్ బుధవారం సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ జానకిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భక్తుల మనోభావాలు గాయపడే విధంగా స్టీల్ బ్రిడ్జి నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారని, అనేకమార్లు జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి చర్యలు తీసుకోవటంలేదన్నారు. చంచల్‌గూడ ప్రింటింగ్ ప్రెస్ నుంచి సంతోష్‌నగర్ చౌరస్తా వరకు చేపట్టిన బ్రిడ్జి మూలంగా దేవాలయానికి తీవ్ర ఇబ్బంది కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చెవ్వ సతీశ్ కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF HON'BLE II ADDL.JUNIOR CIVIL JUDGE CUM II ADDL METROPOLITAN MAGISTRATE RANGA REDDY DISTRICT AT L.B.NAGAR**
O.S.No. 25 OF 2024

Between:
Smt. Aenugu Bhargavi & Others ...Plaintiffs
AND
1. The State of Telangana through The Tahsildar, Saroornagar Mandal, Ranga Reddy Dist.
2. All Concerned ...Defendants

To,
All Concern

Please take that the above named plaintiffs have filed suit for declaration, to declare the plaintiffs as legal heirs of deceased Sri Aenugu Bhaskar Reddy @ A.Bhaskar Reddy against the defendants. The suit posted was on 12-02-2024 for your appearance. you are therefore requested to be present before the above mentioned court on 12-02-2024 at 10.30 a.m. in person or through an advocate. Failing which you will be set exparte suit will be proceeded against you in your absence.

//BY ORDER OF THE COURT//
**Sd/- Donthineni Srinivas Rao, B.Narsi Reddy, N. Prasad, M. Sriharsha Reddy, P.Prashanth**
Advocates
Office at: Flat No. 101, 1st Floor, Sunanda Apartments, Saleem Nagar Colony, Moosarambagh, Hyderabad- 500 036.
Cell: 9849154684, 9553530626
Counsel for the Plaintiffs

**PUBLIC NOTICE**

Know All General Public hereby informed that my client **SMT. KACHAM SHILPA W/o. SRI K. NITESH,** R/o. H.No.22-3-79 (West Part), Venkatadri Nivas Colony, Badangpet, Ranga Reddy District, Telangana State **(Mobile No.9160362535)** has entered into Agreement of Sale with **SRI RAJENDER JAIN S/O. SRI B.L. JAIN,** R/o. H.No.3-12-230/231, Tirumalagiri Main Road, Lalbazar, Tirumalagiri, Hyderabad, Rep., by his Authorized Person / Representative who is his Agreement Holder i.e., **SRI VALLAPU KRISHNA S/o. LATE VALLAPU YADAIAH,** R/o. H.No.3-63, Nadergul Village, Balapur Mandal, Ranga Reddy District **(Mobile No.9704782598)** to purchase his owned and possessed property i.e., Residential House Plot No.50, admeasuring 261.775sq.yds., (with plot measurements i.e., 40.4' on the Western Side (road side), 51.2' on Eastern Side, 54.5' on the Northern Side and 49.3' on the Southern Side), (i.e., out of 276sq.yds., as per measurements mentioned in Regd. Sale Deed doc.No.11823/2005) forming part of Sy.No.577 of other area, situated at Nadergul Village, the then Gram Panchayat Limits of Nadergul (Presently Badangpet Municipal Limits) Saroornagar Revenue Mandal, Ranga Reddy District. Further my client has also paid substantial amount/s towards advance / part sale consideration. If any person/s / institution/s / bank/s and etc., having any right/s, title, claim/s, charge/s and interest etc., whatsoever in and against the above referred plot/transaction, he/she/they shall contact the undersigned with documentary proof in support of their claim within 10 days from the date of this publication, if no claims are received from any person/s / party/ies / institution/s and etc., in such case my clients shall proceed further to pay the balance sale consideration and also to get execute the Sale Deed/s in her favour or in favour of her nominee/s by treating that there are no claims whatsoever from any third party/ies / person/s.

Hence this Public Notice.

**Sd/- B.V.R.C. REDDY,** ADVOCATE
Plot No.64, Road No.4, Sai Nagar Colony, Nagole
Hyderabad – 500 068. r.c.reddy20@gmail.com
9866365768 (M)